

సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలని డిఎల్‌డిఒ ఎం.రాజు తెలిపారు. మండలంలోని టి.నరసాపురం, ఏపిగుంట, తిరుమలదేవిపేట సచివాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పి.శేఖర్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీడ లేదు.. నీళ్లు లేవు..!

ఉపాధి కూలీల అవస్థలు వర్ణనాతీతం
మండుటెండకు అనారోగ్యంపాలు
రెండుసార్లు ఫొటో విధానంతో ఇబ్బందులు
పనిప్రదేశాల్లో టెంట్, తాగునీరు, మజ్జిగ, మెడికల్ కిట్లు లేని పరిస్థితి
దాతలు కనికరిస్తేనే అందుతున్న తాగునీరు

ఉపాధి కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉంది. ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేసే వ్యూహంలో భాగంగా కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పనిప్రదేశాల్లో తాగేందుకు గుక్కెడు నీరుగానీ, మజ్జిగగానీ, నీడకోసం టెంట్లుగానీ, ప్రమాదం జరిగితే వినియోగించే మెడికల్ కిట్లుగానీ, ఏ ఒక్కటీ లేకుండా చేస్తోంది. రెండు పూటలా పనివిధానం తెచ్చి కూలీలను మండుటెండల్లో మగ్గిపోయేలా చేస్తోంది. ఎండకు తాళలేక కూలీలు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఉపాధి హామీ పనుల పరిశీలనలో భాగంగా ఏలూరు మండలం మాదేపల్లిలోని తమ్మిలేరులో పనిచేస్తున్న కూలీలకు ఏ ఒక్క వసతీ లేకపోవడం ఉపాధి కూలీల దుర్భర పరిస్థితికి అద్దంపడుతోంది.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల్లోనూ దాదాపు 5.50 లక్షలకుపైగా ఉపాధి హామీ జాబ్‌కార్డులున్నాయి. ఉపాధి కూలీలకు వందరోజులు పనికల్పించడమే కాకుండా, పని ప్రదేశాల్లో అన్ని వసతులూ ఏర్పాటు చేయాలని చట్టం చెబుతోంది. కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి పనిప్రదేశాల్లో ఏ ఒక్కచోటా కనీస వసతుల్లేవు. ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సులు రద్దుచేసి మోడీ సర్కార్ అత్యంత కిరాతకంగా వ్యవహరిస్తోంది. ఉపాధి పనులు అత్యధికంగా వేసవికాలం మే నెలలోనే జరుగుతాయి. ప్రస్తుతం వారంరోజులుగా జిల్లాలో ఉపాధి పనులు రెండు జిల్లాల్లోనూ అధికంగా జగుతున్నాయి. ప్రతిఏటా ఈ రోజుల్లో జిల్లావ్యాప్తంగా 43 డిగ్రీల నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉంది. వేడిగాలులకు ఉదయం ఎనిమిది గంటలకే బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కూలీలను నిబంధనల పేరుతో మండుటెండల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రెండు పూటలా పనివిధానం తేవడంతో రెండుసార్లు ఫొటోలు తీయాల్సి వస్తోంది. ఒక ఫొటో తీసిన తర్వాత నాలుగు గంటలు గడిస్తే తప్ప రెండో ఫొటో తీసేందుకు యాప్ ఓపెన్ కాదు. దీంతో ఉదయం ఐదున్నర గంటలకే ఉపాధి కూలీలు పని ప్రదేశానికి చేరుకోవాల్సి వస్తోంది. ఆరు గంటలకు మొదటి ఫొటో తీశాక పనిలో దిగితే మళ్లీ పది గంటల తర్వాత మాత్రమే రెండో ఫొటో తీయాల్సి వస్తోంది. పని ప్రదేశాల్లో సిగ్నల్స్ లేక ఆలస్యం అవుతుండటంతో అక్కడే 11.30 గంటల వరకూ ఉండాల్సి వస్తోంది. దీంతో వేసవి ఎండకు తాళలేక వృద్ధులైన కూలీలు నీరసపడిపోతున్నారు. ఉపాధి పని ప్రదేశాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడంతో కూలీలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.



మండుటెండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు

తాగునీరు కూడా అందించని దుస్థితి

ఉపాధి పనిప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ అందించడంతోపాటు, నీడకోసం టెంట్లు, ఏదైనా అనారోగ్యం పాలైతే మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ ప్రభుత్వం ఇవేమీ అందించడం లేదు. తాగేందుకు గుక్కెడు నీరు కూడా కూలీలకు ఇవ్వడం లేదు. ఉపాధి పని పర్యవేక్షించే ఫీల్డ్ అసిస్టెంట్లే ఇవన్నీ సమకూర్చుకోవాలంటూ అధికారులు హుకుం జారీచేస్తున్నారు. అరకొర జీతంతో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు తాగునీరు, మజ్జిగ, టెంట్లు వంటివి ఏ విధంగా ఏర్పాటు చేస్తారో అధికారులే చెబితే బాగుంటుంది. గురువారం ఏలూరు మండలం మాదేపల్లి గ్రామంలోని 400 మంది కూలీలు తమ్మిలేరు గట్టు పటిష్టం చేసే పని చేస్తున్నారు. వందల మంది కూలీలు పనిచేస్తున్న ఇక్కడ కనీసం తాగేందుకు నీరు కూడా లేదు. దీంతో కూలీలు తెచ్చుకున్న వాటర్ బాటిల్స్ అయిపోవడంతో వారంతా దాహంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఫొటోలు పూర్తయ్యే వరకూ వేచిఉండేందుకు టెంట్లు కూడా లేవు. దీంతో బరకం వేసుకుని ఎండలోనే ఉండాల్సి వచ్చింది. ఒక్క మాదేపల్లిలోనే కాదు. రెండుజిల్లాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఇవే సమస్యలు తాండవిస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వంగానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. ఉపాధి కూలీలకు రూ.272 కూలి ఇస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నా వారికి అందేది మాత్రం రూ.225 దాటడం లేదు. పెరిగిన ధరలకు ఈ కూలీ ఏ మాత్రమూ సరిపోదు. కొద్దిపాటి కూలి డబ్బులకే రెండు పూటలా పని విధానం తెచ్చి కూలీలను కేంద్రం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పే స్లిప్పులు ఇస్తే ఏ రోజు ఎంత కూలీ పడిందో తెలుస్తుంది. అయితే ఎక్కడా పే స్లిప్పులు ఇవ్వడం లేదు. అదేమని అడిగితే అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నాం కదా అంటూ ఏమారుస్తున్నారు. పనిప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ, టెంట్లు వంటివి ఏర్పాటు చేయకపోతే కూలీలు వడదెబ్బతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఉపాధి పనిప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ, టెంట్లు, మెడికల్ కిట్లు వంటివి ఏర్పాటు చేయాలని కూలీలు కోరుతున్నారు.



ఫొటో కోసం పరదా కట్టుకుని అందులో కూర్చున్న కూలీలు

రెండుపూటల పని విధానం రద్దుచేయాలి



పి.రామకృష్ణ, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి

ఉపాధి హామీలో రెండు పూటలా పని, ఫొటో తీసే విధానాలు రద్దుచేయాలి. ప్రతీవారం ఏ రోజు ఎంత కూలిపడిందో తెలుసుకునేందుకు పే స్లిప్పులు ఇవ్వాలి. పని ప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ, టెంట్లు, మెడికల్ కిట్లు వంటి ఏర్పాటు చేయాలి. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రయత్నించడం అత్యంత దారుణం.

మజ్జిగ, తాగునీరు ఇవ్వడం లేదు



పాసం తులసి, ఉపాధి కూలి, మాదేపల్లి

నాలుగు రోజులుగా ఉపాధి పనులు చేస్తున్నాం. ఎండ తీవ్రంగా ఉంది. తాగునీరు బాటిళ్లలో తామే తెచ్చుకుంటున్నాం. మజ్జిగ ఇవ్వడం లేదు. ఫొటోలతో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.

రెండు ఫొటోల విధానం దారుణం



నంద్యాల రాజ్యలక్ష్మి, ఉపాధి కూలి

రెండు ఫొటోల విధానంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఐదు గంటలకే పనిప్రదేశానికి రావాల్సి వస్తోంది. రెండో ఫొటో 10.30 గంటల తర్వాత అవుతుంది. దీంతో ఎండకు తట్టుకోలేకపోతున్నాం. ఎండలు పెరుగుతున్న కొద్దీ తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోంది.

10,163 మంది వాలంటీర్లకు నేడు సత్కారాలు

సేవా వజ్రకు 37 మంది, సేవారత్నకు 169, సేవామిత్రకు 9,957 మంది ఎంపిక

ప్రజాశక్తి - ఏలూరు

గ్రామ, వార్డు వాలంటీర్ల ప్రశంసా కార్యక్రమం-2023లో ఏలూరు జిల్లాలో సత్కారాలకు 10,163 మందిని ఎంపిక చేశామని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సిఎం జగన్ ఈనెల 19వ తేదీన విజయవాడలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించను న్నారు. ఈ నేపథ్యంలో అదేరోజు ఏలూరు కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో వాలంటీర్ల ప్రశంసా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామ, వార్డు వాలంటీర్ల పనితీరు ఆధారంగా మూడు కేటగిరీలలో అవార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సేవావజ్ర అందుకునే 37 మందికి ఒక్కొక్కరికి రూ.30 వేల నగదు, సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జీ, మెడల్‌తో ప్రశంసిస్తామన్నారు. సేవారత్న అందుకునే 169 మందికి రూ.20 వేల నగదు చొప్పున సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జీ, మెడల్ అందించబడుతుందని, సేవామిత్ర అందుకునే 9,957 మందికి రూ.10 వేల నగదు, సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జీ, మెడల్ ఇస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఐదుగురు చొప్పున జిల్లాలో 37 మంది వాలంటీర్లను సేవా వజ్ర పురస్కారానికి, ప్రతీ మండలం, మున్సిపాలిటీ నుంచి ఐదుగురు చొప్పున, ఏలూరు నగరపాలక సంస్థ నుంచి 15 మంది చొప్పున ఎంపికయ్యారని వివరించారు. వాలంటీర్ల పనితీరు, ఆ ప్రాంత కుటుంబాలు వ్యక్తం చేస్తున్న సంతృప్తి, ప్రతినెలా మొదటి రోజునే నూరుశాతం లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్ల క్లస్టర్ల పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు, వివరాల నమోదు తదితర అంశాల ఆధారంగా వాలంటీర్లను అవార్డులకు ఎంపిక చేశామని తెలిపారు. ఈ నెల 19వ తేదీన లాంఛనంగా ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని సుమారు పది రోజులపాటు సచివాలయాల వారీగా ఎక్కడికక్కడ స్థానిక శాసన సభ్యుల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

నియోజకవర్గాల వారీగా ప్రశంసా పురస్కారాల వివరాలు

చింతలపూడి నియోజకవర్గంలో సేవావజ్రకు ఐదుగురు వాలంటీర్లు, సేవారత్నకు 30 మంది, సేవామిత్రకు 1438 మంది ఎంపికయ్యారు. దెందులూరు నియోజకవర్గంలో సేవా వజ్రకు ఐదుగురు, సేవారత్నకు 19 మంది, సేవామిత్రకు 1163 మంది ఎంపికయ్యారు. ఏలూరు నియోజకవర్గంలో ఏలూరులో ఐదుగురు సేవావజ్ర, 15 మంది సేవారత్న, 1415 మంది సేవామిత్రకు ఎంపికయ్యారు. గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలంలో సేవావజ్రకు ఇద్దరు, సేవారత్నకు ఐదుగురు, సేవామిత్రకు 382 మంది ఎంపికయ్యారు. కైకలూరులో సేవా వజ్రకు ఐదుగురు, సేవారత్నకు 20 మంది, సేవామిత్రకు 1284 మంది ఎంపికయ్యారు.

నూజివీడు నియోజకవర్గంలో సేవా వజ్రకు ఐదుగురు, సేవారత్నకు 25 మంది, సేవామిత్రకు 1507 మంది ఎంపికయ్యారు. పోలవరంలో సేవా వజ్రకు ఐదుగురు, సేవారత్నకు 35 మంది, సేవామిత్రకు 1419 మంది ఎంపికయ్యారు. ఉంగుటూరు నియోజకవర్గంలో సేవా వజ్రకు ఐదుగురు, సేవారత్నకు 20 మంది, సేవామిత్రకు 1349 మంది ఎంపికయ్యారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించాలి

ప్రజాశక్తి - ఏలూరు

భారత ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీచేసే మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇఆర్‌ఒ.నెట్2.0పై అవగాహన కలిగిఉండాలని రాష్ట్ర ఎన్నికలప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. గురువారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ఏడాది జనవరి ఆరో తేదీ ఓటర్ల తుది జాబితా ప్రచురణ అనంతరం కొత్తగా చేర్పులు, మార్పులు, ఇఆర్‌ఒ నెట్ 2.0 అంశాలు, ఫొటో ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీ, ఈవిఎం గోదాములు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎంల గోదాములు పూర్తి భద్రతతో ఉండాలని, బెల్ కంపెనీ కొత్త ఈవిఎం లు జూన్ నుంచి జిల్లాలకు రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 జనవరి ఆరో తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. తదుపరి ఓటర్ల జాబితాలో గత త్రైమాసికంలో చేర్పులు, మార్పులు అనంతరం ఈ నెల 18వ తేదీ నాటికి జిల్లాలో 15,77,097 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 7,74,627 మంది పురుషులు కాగా, 8,02,356 మంది మహిళలు ఉన్నారు. థర్డ్ జండర్ ఓటర్లు 114 మంది ఉన్నారు. తుది ఓటర్ల జాబితా అనంతరం చేర్పులు, తొలగింపులు చేపట్టి త్రైమాసిక ఓటర్ల జాబితా ప్రకటించనున్నామని వివరించారు. ఎన్నికల కమిషన్ నుండి అందుతున్న సమాచారం మేరకు ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాపై, ఇతర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫొటో ఓటర్ల గుర్తింపు కార్డులకు సంబంధించి మే 18వ తేదీ వరకూ 21,554 స్పీడు పోస్టు ద్వారా సంబంధిత ఓటర్లకు పంపుతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, డిపిఒ పద్మావతి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూధనరావు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటమి తప్పదు : బడేటి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రజా సమస్యలు మరచి తుగ్లక్ పాలన సాగిస్తున్న సిఎం జగన్‌కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బడేటి చంటి అన్నారు. స్థానిక పవర్‌పేటలోని టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన ప్రజాసమస్యలపై ఆయన చర్చించారు. గడిచిన ఆరు నెలల కాలంలో ఏలూరులో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మొత్తం 60 వేల ఇళ్లను సందర్శించామని, సందర్భంగా 49 వేల కుటుంబాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కరపత్రం రూపంలో రాసి తమకు ఇచ్చారన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రెయిన్లు సక్రమంగా లేవని పలువురు ఆరోపించారన్నారు. గత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత పాలకులు చేసింది ఏమీ లేదని ప్రజలు పేర్కొన్నట్లు బడేటి చంటి తెలిపారు. కనీసం పేదలకు టిడ్కో ఇళ్లు ఇవ్వలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉండటం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో 80 శాతం పూర్తయిన ఇళ్లను కూడా పేదలకు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో వైసిపి ప్రజాప్రతినిధులు ఉండటం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఏలూరు జ్యూట్ మిల్లు మూతపడినా దాన్ని తెరిపించే విషయంలో స్థానిక ప్రజాప్రతినిధి చొరవ చూపకపోవడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. హడావుడిగా ఏలూరు కార్పొరేషన్‌లోకి ఏడు గ్రామాలను కలిపిన ప్రజాప్రతినిధులు విలీన గ్రామాల ప్రజలను గాలికి వదిలేశారన్నారు. విలీన గ్రామాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని, పైగా అధిక పన్నులు విధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలి ప్రసాద్, చోడే వెంకటరత్నం, పెద్దిబోయిన శివప్రసాద్, రెడ్డి నాగరాజు, ఎన్.గంగరాజు, లంకలపల్లి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

4వ రోజు ప్రశాంతంగా ఎపిఇఎపి సెట్ పరీక్ష

ఏలూరు అర్బన్: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎపిఇఎపి సెట్ పరీక్ష నాలుగో రోజు గురువారం ప్రశాంతంగా జరిగింది. ఏలూరులోని మూడు కేంద్రాల్లో అంటే వట్లూరులోని సిఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థ క్వెస్ట్, ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలల్లో రెండు షిఫ్ట్‌లలో నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 924 మందికి 896 మంది హాజరయ్యారు. 28 మంది గైర్హాజరయ్యారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ జరిగిన మొదటి షిఫ్ట్‌లో సిద్ధార్థ క్వెస్ట్ కేంద్రంలో 180 మందికి 174 మంది హాజరయ్యారు. ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలలో 132 మందికి 129 మంది, సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 150 మందికి 141 మంది హాజరయ్యారు. మొత్తం ఉదయం షిఫ్ట్‌లో 462 మందికి 444 మంది, మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆరు గంటల వరకూ జరిగిన రెండో షిఫ్ట్‌లో సిద్ధార్థ క్వెస్ట్‌లో 180 మందికి 177 మంది హాజరయ్యారు. ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలలో 132 మందికి 129 మంది, సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 150 మందికి 146 మంది హాజర హాజరయ్యారు. మొత్తం రెండో షిఫ్ట్‌లో 462 మందికి 452 మంది హాజరయ్యారు.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి బిజెపి కుట్ర

ఏలూరు: ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, చట్టంలోని నిబంధనలను ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోట్లాది మంది గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టడానికి తెచ్చిన ఉపాధిహామీ చట్టం నేడు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ఉపాధిహామీలో నేషనల్ మొబైల్ మోనటరింగ్ ఫొటో సిస్టం, రెండు పూటలా పని విధానం తీసుకువచ్చిందని విమర్శించారు. దీనివల్ల ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం కలుగుతుందని మండిపడ్డారు. ఈ చట్టాన్ని ఎత్తివేసేందుకు బిజెపి చేసిన అనేక కుట్రల్లో భాగంగా కూలీలకు వేతనాలు కుదించడం, సమ్మర్ అలవెన్స్, మేట్ల పారితోషికం ఎత్తివేయడం, ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులకు పాల్పడుతుందని పేర్కొన్నారు. కోట్లాది మందికి సొంత గ్రామాల్లో ఉపాధి చూపించి కొద్దోగొప్పో పేదల కొనుగోలు శక్తిని ఉపాధి హామీ చట్టం పెంచిందన్నారు. 2020లో కరోనా సమయంలో పేదల ఆకలిచావులు సంభవించకుండా ఈ చట్టం కాపాడిందని తెలిపారు. దళిత, గిరిజన, మహిళలకు ఆర్థికంగా చేయుత ఇవ్వడమే కాకుండా వ్యవసాయ కూలీల వేతనాలు పెరగడానికి ఈ చట్టం అవకాశం కల్పించిందని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యతం కలిగిన ఉపాధి హామీ చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిధులు పెంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత బిజెపి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో రూ.30వేల కోట్ల నిధులను తగ్గించి ఈ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. బడ్జెట్ కేటాయింపుల ప్రకారం ఏడాదికి ఒక్కో కుటుంబానికి 22 రోజులు పనిదినాలకు మాత్రమే సరిపోతుందన్నారు. దీన్ని బట్టి పేదల పట్ల బిజెపి ఎలాంటి వైఖరితో ఉందో అర్థమవుతుందని విమర్శించారు.

శేఖర్ కుటుంబానికి న్యాయం చేస్తాం : బసవరాజు

ఏలూరు స్పోర్ట్స్: దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని, హంతకులకు ఉరిశిక్ష పడేలా అన్నిచర్యలూ తీసుకునేలా ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ రాష్ట్ర డిజిపికి లేఖ రాయనున్నట్లు రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరాజు అన్నారు. కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన బిరుదుగడ్డ ఏలియా, సువార్తమ్మ దంపతుల రెండో కుమారుడు శేఖర్(23)ను పాతకక్షల నేపథ్యంలో బుధవారం రాత్రి దారుణంగా హత్య చేశారన్నారు. దీంతో ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరాజు విజయవాడ నుంచి నేరుగా సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి నేరుగా గురువారం మధ్యాహ్నం ఏలూరు ప్రభుత్వసర్వజన ఆసుపత్రికి చేరుకుని బంధువుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్చురీలో ఉన్న శేఖర్ మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బసవరాజు మాట్లాడుతూ చట్ట ప్రకారం కఠినంగా హంతకులకు శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. మృతుని కుటుంబానికి పొలం, ఇంటి స్థలం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ప్రభుత్వపరంగా కల్పిస్తామన్నారు.

వేతనాల కోసం 'సత్యసాయి' కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - పోలవరం



ఆందోళన చేస్తున్న కార్మికులు

సత్య సాయి తాగునీటి పథకం సరఫరా కార్మికుల జీతాల బకాయిలు చెల్లించాలని సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ట్టిపేట శివారు కొవ్వాడ రిజర్వాయర్ సమీపంలో ఉన్న సత్యసాయి తాగునీటి పంపిణీ కేంద్రం వద్ద సత్యసాయి కార్మికులు గుత్తేదారు వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మామిడిపల్లి ప్రసాద్, కార్మికులు మాట్లాడుతూ మంచినీటి పథకం ప్రారంభమైన నాటి నుండి పదహారేళ్ల పాటు మంచినీటి సరఫరాకి ఎటువంటి లోటు పాట్లు లేకుండా పని చేశామని, కొత్తగా వచ్చిన గుత్తేదారుడు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేనని ఉచితంగా ఉద్యోగాలు చేస్తే చేయండి లేకపోతే బయటకు వెళ్లి ఏదైనా పనులు చూసుకోమంటున్నారని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యసాయి సేవా సంస్థలు గోదావరి తాగునీటి పథకాన్ని నిర్మించి ప్రభుత్వానికి అప్పగించారని, ప్రభుత్వం అప్పట్లో నిర్వహణ బాధ్యతలు ఎల్అండ్‌టి కంపెనీకి అప్పగించిన నేపథ్యంలో ఎల్ అండ్ టి కంపెనీ గత మూడేళ్ల క్రితం వరకు నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించి ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదని 150 మంది ఉద్యోగులకు 75 రోజుల జీతాల బిల్లులు ఎగనామం పెట్టి కాంట్రాక్ట్ నుంచి తప్పుకున్నారని అన్నారు. నాలుగు నెలల క్రితం మళ్లీ నూతనంగా గుత్తేదారుడు వచ్చి నూతనంగా బాధ్యతల నిర్వహణ తీసుకున్నారని, నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం గుత్తేదారునికి బిల్లులు చేయకపోవడంతో గుత్తదారుడు తమకు జీతాలు ఇవ్వలేమని వేరే పనులు చూసుకోమని అంటున్నారని, గత 16 సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యోగాలను వదిలి వెళ్లిపోమంటే కార్మికుల కుటుంబాలు వీధిన పడతాయన్నారు. నెలరోజులపాటు భద్రతా విభాగంలో సెక్యూరిటీగా పనిచేసిన వారికి సైతం జీతాలు ఇవ్వలేదన్నారు. గతంలో 160 మంది కార్మికులు ఉండగా కొంతమంది ఆర్థిక బాధలకు వేర్వేరు పనులకు వెళ్లిపోయారని, ఇప్పుడు ఉన్న వారిలో కొంతమందికి జీతాలు ఇవ్వలేక తొలగిస్తామనడం న్యాయం కాదన్నారు. గతంలో 18 వేల రూపాయల జీతం, పిఎఫ్ కటింగ్, బోనస్‌లు ఉండేవని, ప్రస్తుతం 14,192 రూపాయలు జీతం మాత్రమే ఇస్తున్నారని, ఈ ఏడాది మార్చి నుండే పిఎఫ్ సౌకర్యం కల్పిస్తానని చెప్పిన గుత్తేదారుడు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. సత్యసాయి తాగునీటి పంపిణీ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ తమకు ఆరంభం నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి బిల్లులూ రాలేదని, నిర్వహణ భారం ఎక్కువ కావడంతో కార్మికులకు జీతాల కాయిలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని అందుకే కార్మికులను తగ్గించాలని, కొంతమందిని తొలగించాలనే ప్రణాళికలో ఉన్నామని, దీనికి తోడు విద్యుత్ బకాయిలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో సత్యసాయి తాగునీటి పథకం ఉందన్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సత్యనారాయణను వివరణ కోరగా ప్రస్తుత గుత్తేదారుడికి ఇచ్చిన కాల పరిమితి ముగిసిందని, టెండర్లు ఆహ్వానించి వేరొకరికి నిర్వహణ బాధ్యతలు అప్పగించే వరకూ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించాలని ప్రస్తుత గుత్తేదారునికి సూచించారన్నారు.

ముగిసిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - భీమడోలు

ఉంగుటూరు నియోజకవర్గంలో టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పూర్తయిందని ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమం బుధవారంతో పూర్తయిన నేపథ్యంలో సమీక్ష నిర్వహించేందుకు పార్టీ ముఖ్య కార్యకర్తలతో భీమడోలులోని పార్టీ కార్యాలయంలో గన్ని వీరాంజనేయులు గురువారం సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు సిరిబత్తిన కొండబాబు అధ్యక్షత వహించారు. పరిశీలకులుగా షేక్ మీరా సాహెబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 81 గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలకు 72 గ్రామాలకు తాను హాజరయ్యానని తెలిపారు. ఈనెల 28వ తేదీన పార్టీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో ఇతర గ్రామాల్లో తమ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యక్రమాన్ని పూర్తి చేశారన్నారు. ఈ నేపథ్యంలో వివిధ సమస్యలతో కూడిన 34 వేల వినతులను పార్టీ కార్యకర్తలు ప్రజల నుంచి స్వీకరించారన్నారు. వినతులు ఇచ్చిన వారి పూర్తి వివరాలు పార్టీ కార్యాలయంలో నమోదయ్యాయన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన వినతిపత్రాల్లో ఎక్కువ శాతం రోడ్ల దుస్థితి, రేషన్ కార్డులు ఇతర సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఉంగుటూరు నియోజకవర్గపరిధిలో ప్రజల నుంచి స్వీకరించిన వినతిపత్రాలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయానికి 28వ తేదీన చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించే మహానాడులో రాష్ట్ర కార్యవర్గానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు దూసనపూడి పుల్లయ్య నాయుడు, ఎస్.శేషగిరి, కరణం పెద్దిరాజు, పి.యుగంధర్ పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నియోజకవర్గస్థాయిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగిసిన సందర్భంగా గురువారం కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రజల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ముసునూరు రాజా, నూజివీడు పట్టణ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్ పాల్గొన్నారు.



మట్టి తరలిస్తున్న లారీలు

రెచ్చిపోతున్న మట్టిమాఫియా

గ్రామాల్లో ఇష్టానుసారంగా అక్రమ తవ్వకాలు - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - లింగపాలెం

లింగపాలెం, చింతలపూడి మండలాల్లో రోజురోజుకు మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. రాత్రిపగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న ప్రయివేట్ లే అవుట్లకు మట్టిని తరలిస్తున్నారు. జగనన్న కాలనీలకు మాత్రమే తరలించాల్సిన మట్టిని ఇతర లే అవుట్‌లకు తరలిస్తున్నారు. టిప్పర్ లోడు మట్టి రూ 4,500లకు విక్రయిస్తూ మట్టి మాఫియావారు జేబులు నింపుకుంటున్నారు. రాజకీయ నాయకుల అండదండాలతో వీరు రెచ్చిపోతున్నారు. డ్రైవింగ్ అంటే ఆసక్తి ఉన్న యువకులను తవ్వకాలకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఒకరోజు రాత్రి మట్టి తరలించేందుకు వెళ్లిన లైసెన్స్ లేని యువకుడు ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తా పడడంతో మృతి చెందాడు.

అనుమతులు లేకుండా రాత్రిపగలు తేడా తేడా లేకుండా మట్టిని తవ్వేసి యథేచ్ఛగా తరలించేస్తున్నారు. అనుమతులు ఉన్నా సాయంత్రం ఐదు గంటల వరకే మట్టి తవ్వకాలు చేయాలి. కాని లింగపాలెం, చింతలపూడి మండలాల్లో మట్టి మాఫియా అసలు నిబంధనలు పాటించడంలేదు. రాత్రులు కూడా మట్టిని తవ్వేసి తరలించేస్తున్నారు. దీనిపై గ్రామస్తులు ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మండలానికి వచ్చి ఇద్దరో ముగ్గురో మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకోవడం, ఆ అనుమతితోనే మండలం మొత్తం తవ్వకాలు చేయడం జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ పనుల పేరుతో ప్రయివేట్ వ్యక్తులకు మట్టి అమ్మి జేబులు నింపుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

ట్రాక్టర్ నడిపేవారిలో లైసెన్స్ లేనివారే ఎక్కువ

ట్రాక్టర్ నడిపేవారిలో ఎక్కువ మంది లైసెన్సు లేనివారే ఉండటం గమనార్హం. చింతలపూడి మండలంలోని యర్రంపల్లి గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందిన విజయ్‌కుమార్‌కి కూడా లైసెన్సు లేదని ఎస్ఐ హరికృష్ణ తెలిపారు. ట్రాక్టర్స్ నడిపేందుకు ఆసక్తి చూపుతున్న యువకులను యజమానులు తమ పనుల కోసం ట్రాక్టర్ అప్పగించడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం
చింతలపూడి తహశీల్దార్ కృష్ణజ్యోతి

అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే గ్రామాల్లో విఆర్‌ఒలకు ఆదేశాలు జారీ చేశాం. అనుమతులు తీసుకున్న మేరకే జగనన్న కాలనీలకు మాత్రమే మట్టిని తరలించాలి. ప్రయివేట్ లే అవుట్లకు తరలిస్తే చర్యలు తీసుకుంటాం.


ముసునూరులో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

భానుడి ఉగ్రరూపం.. రోడ్లు నిర్మానుష్యం

ప్రజాశక్తి - ముసునూరు

ఎండలు మండిపోతున్నాయి...ఎండలకు తోడు వడగాల్పులు ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు గడప దాటి బయటకు రావడానికి భయపడుతున్నారు. రోహిణి కార్తెకు రోళ్లు పగులుతాయని సామెత ఉంది. రోహిణి కార్తె రాక ముందే ఎండలు ఇలా ఉంటే అప్పుడు ఎలా ఉంటాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సోమవారం నుంచి గురువారం వరకు 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ప్రజలు కనీసం రోజువారీ ఖర్చులు కొనుగోలు చేసేందుకు కూడా బయటకు రాలేకపోతున్నారు. ఎండలకు తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయటకు వచ్చేందుకే భయపడిపోతున్నారు. ఇంట్లో ఉంటే కరెంట్ కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే ఎండ తీవ్రరూపం దాల్చి సాయంత్రం ఆరు గంటలు దాటాక కూడా తగ్గడంలేదు. ఒకవైపు ఎండలతో మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు విలవిలలాడుతున్నారు. ఎండ ధాటికి ప్రజలు బయటకు రాకపోవడంతో రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. దుకాణాలు సైతం వినియోగదారులు లేక వెలవెలబోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలు ఎండలకు దడిసి ఉదయం పది గంటలకే పనికి వెళ్తున్నారు. మామిడికోతలు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు కూడా పనులకు వెళ్లడానికి భయపడుతున్నారు.

వంతెన నిర్మాణ పనులు పరిశీలన


ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి - దేవరం గ్రామాల మధ్యలో అన్నవరం డ్రెయిన్‌పై నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ గురువారం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ వంతెన శిథిలావస్థకు చేరి గత మార్చి నెలలో కుప్పకూలింది. దీంతో దేవరం -ముదినేపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ఆక్వా రైతులు స్వచ్ఛందంగా ఆక్వా ఉత్పత్తులు ఎగుమతులు, దిగుమతులు చేసుకునేందుకు వీలుగా తాత్కాలిక వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. ఈ వంతెన పనులు పరిశీలించిన అనంతరం ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ పాత డ్రెయిన్‌పై ఉన్న పురాతన వంతెన కూలిపోవడంతో వెంటనే స్పందించిన ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు కలెక్టర్‌తో మాట్లాడి రూ.81లక్షలతో నూతన వంతెన నిర్మాణ పనులకు ప్రతిపాదించారన్నారు. ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షులు ఎం.ఏసుబాబు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాభక్షు, అల్లూరు సర్పంచ్ శీలం రామకృష్ణ, నాయకులు రాచూరి కుమార్, బత్తిన కిషోర్ పాల్గొన్నారు.

విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలో పని చేస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయ సంచాలకులు ఎడి బుజ్జిబాబు సిబ్బందికి తెలిపారు. మండలంలోని దర్భగూడెం రైతు భరోసా కేంద్రంలో గురువారం జరిగిన రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు పై వ్యవసాయ అధికారి గంగాధర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుజ్జిబాబు మాట్లాడుతూ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు విధుల్లో సక్రమంగా ఉండాలని సూచించారు. భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతు భరోసాకు సంబంధించి నూతనంగా దరఖాస్తు చేసుకునే రైతులు ఎవరైనా ఉంటే రైతు భరోసా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. వైఎస్ఆర్ యంత్ర సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులకు ఏడు ట్రాక్టర్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.గంగాధర్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు తెల్లం రాములమ్మ, రేష్మి పాల్గొన్నారు.


పోలవరం : దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని ఎల్ఎన్‌డి పేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని చేగొండపల్లి, మామిడి గొంది గ్రామాల్లో గ్రామాల్లో తొలి విడత మలాథియాన్ పిచికారి పనులను గురువారం ప్రారంభించారు. కొటరామచంద్రపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బివిఎ.సత్యనారాయణ, సహాయ ప్రాజెక్టు అధికారి పివిఎస్.నాయుడు, జిల్లా మలేరియా నివారణ అధికారి పిఎస్-ఎస్.ప్రసాద్ పిచికారీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి బొంగు నాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి శ్రీనివాస్, ఎంపిహెచ్ఇఒ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజారావు, ఎఎన్ఎంలు, వాలంటీర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

డ్రైడే అవగాహన

ఉంగుటూరు : గ్రామాల్లో దోమల నివారణలో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు కోరారు. మండలంలోని నారాయణపురం సచివాలయం-1 పరిధిలో డ్రైడేపై గురువారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రేలంగి పార్థసారథి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.5 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి - చింతలపూడి

పామాయిల్ గెలలు పడి గాయాలపాలై చికిత్స పొందుతున్న జరపాల సర్వేశ్వరావు కుటుంబానికి గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ సిఇఒ సౌగతనియోగి రూ.ఐదు లక్షల చెక్కును వైసిపి రేచర్ల సర్పంచ్ శివరామకృష్ణ చేతులమీదుగా గురువారం అందించారు. మండలంలోని రేచర్ల గ్రామానికి జరపాల సర్వేశ్వరావు ఆరు నెలల క్రితం పామాయిల్ గెలలు కోసేందుకు కూలి పనికి వెళ్లాడు. ఈ క్రమంలో పామాయిల్ సర్వేశ్వరావుపై పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ క్రమంలో గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇన్యూరెన్స్ క్లెయిమ్ చేయగా రూ.ఐదు లక్షల చెక్కును అందించినట్లు సర్పంచ్ తెలిపారు.

నేరాలు - ఘోరాలు

నాటుసారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని నీలాద్రిపురంలో నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్‌ఇబి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రెండు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. భీమడోలు ఎస్‌ఇబి ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల ప్రకారం... గురువారం నీలాద్రిపురంలో తనిఖీ చేస్తుండగా అక్రమంగా నాటుసారా నిల్వలు కలిగిన అదే గ్రామానికి చెందిన వేపేకిఅట్ల నాగవెంకటకొండలరావును అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రెండు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినవారిని ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సీతారాం, కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, మూర్తి, జిఎంఎస్ సునీతారాణి పాల్గొన్నారు.

పోరాడి... సాధించి..!

200 పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు సాధించిన సిపిఎం

ఆదర్శంగా నిలిచిన సుందరయ్య కాలనీ

నేడు సుందరయ్య వర్ధంతి, కాలనీ వార్షికోత్సవం



ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అది 2008వ సంవత్సరం. వారంతా నిలువ నీడలేని పేదలు. ఏళ్ల తరబడి ప్రభుత్వ స్థలాలు వస్తాయని ఎదురుచూస్తున్నా అవకాశం లేక పోవడంతో నిరుత్సాహం చెందారు. అప్పుడే వేసుకుపోతున్న సిపిఎం ఎర్రజెండా వారి కంటపడింది. నిలువ నీడ లేని పేదలంతా సొంత గూడు కోసం ఐక్యమయ్యారు. జెండా నీడలో ఇళ్ల స్థలాలు సాధించుకోవాలని కంకణం కట్టుకున్నారు. సిపిఎం మండల నాయకులను కలిసి వారు గూడు కల్పించాలని కోరారు. వారి సమస్యలను విన్న సిపిఎం వెంటనే ప్రభుత్వ భూములు ఎంక్వయిరీ చేసి సిపిఎం ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అప్పటి జిల్లా కార్యదర్శి మంతెన సీతారాం అప్పటి మండల నాయకత్వం ఆధ్వర్యంలో పేదలతో ప్రభుత్వ పోరంబోకు భూమిలో అడవిలా ఉన్న భూమిని చెత్త కొట్టి శుభ్రం చేశారు. అప్పుడే మొదలయ్యాయి ఆటంకాలు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు పెట్టారు. తప్పుడు కేసులు నమోదు చేశారు. గుడిసెలను బుల్డోజర్లతో కుల్చేస్తామని బెదిరించారు. పేదలు మాత్రం వెనకడుగు వేయలేదు. అధికారులు పెట్టిన తప్పుడు కేసులు పేదలపై లేకుండా నాయకత్వమే తమ పేర్లు పెట్టించుకుని పదేళ్ల పాటు కోర్టు చుట్టూ తిరిగారు. పేదలంతా తప్పుడు కేసులకు, అరాచకాలకు బెదిరిపోకుండా ఐక్యంగా గుడిసెలు వేసుకున్నారు. ఆ గుడిసెల కాలనీ పేరే సుందరయ్య కాలనీ. సుందరయ్య కాలనీ పోరాట పటిమతో మరికొంత మంది పేదలు ఏకమయ్యారు. గడచిన 15 ఏళ్ల కాలంలో జీలుగుమిల్లి మండల కేంద్రంలో మరో రెండు కాలనీలు ఏర్పడ్డాయి. అవే అంబేద్కర్, భగత్ సింగ్ కాలనీలు. వాటి పోరాటంలోనూ సుందరయ్య కాలనీవాసులు తమ వంతు సహకారాన్ని అందించారు. పోరాటానికి అండగా నిలబడ్డారు. నేడు ఆదర్శ కాలనీగా నిలుస్తున్నారు.

సిపిఎం అండతోనే ఇల్లు సాధించుకున్నాం

దాకర్పు శ్రీను, సుందరయ్య కాలనీ



మాది తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ప్రాంతం. 2008లో జీలుగుమిల్లి వచ్చాం. 15 ఏళ్లు దాటిం ది. ఇళ్ల స్థలం, ఇల్లు నిర్మాణం కోసం ఇబ్బం దులు పడ్డాం. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూ శాం. పట్టించుకున్న నాథుడు లేడు. సిపిఎం ఆధ్వర్యం లో ఇంటి స్థలం సాధించుకున్నాం. 2012లో ప్రభుత్వం పక్క ఇంటి భాగంగా దాబా ఇల్లు నిర్మించుకున్న కాలనీకి సౌకర్యాలు సాధించుకున్నాం. ఇది ఎర్రజెండాతోనే సాధ్యమైంది.

ఇల్లు, ఉపాధి రెండూ కల్పించింది ఎర్రజెండానే

గంగోలు రమణ, సుందరయ్య కాలనీ



మాది గుంటూరు ప్రాంతం. పొగాకు సీజన్‌లో వలస కార్మికులుగా బం టా పనికి వచ్చి స్థిరపడ్డాం. ఇల్లు లేక ఇబ్బం ది పడుతున్న సమయంలో సిపిఎం మ ముల్ని ఆదుకుంది. ఇళ్ల స్థలం ఇప్పేలా కృషి చేసింది. ప్రభుత్వ పక్క ఇంట్లో ఇల్లు మంజూరు చేయించింది. దాంతోపాటు ఉపాధి కోసం పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా నా భర్త బాల స్వామిని నన్ను చేర్పిం చి ఉపాధి కల్పించి సిపిఎం ఎర్రజెండా అండగా నిలిచింది.

నా కష్టాల్లో ఎర్రజెండా తోడుఉంది

పోసుకుమారి సాయి, సుందరయ్య కాలనీ



మాది తరతరాలుగా జీలుగుమిల్లి మా తండ్రికి ఇద్దరు కుమారులు నేను పెద్ద పెద్దకొడుకు నాకు కొత్తగా పెళ్లయి ఇంటి కోసం ఇబ్బంది పడుతున్న సమయంలో ఎర్రజెండా ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యం అయ్యాను స్థలం సాధించుకొన్న 2012లో ఇల్లు నిర్మించుకున్న నిర్మాణాలతో పాటు కాలనీకి సౌకర్యాలు సాధించుకున్నాం.

200 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇప్పిన చరిత్ర సిపిఎందే


ఎన్.భీమశంకరం, సుందరయ్య కాలనీ



నేను చేబ్రువిస్తారుడిని టైలర్‌ను. నాలా అనేక రంగాల్లో పనిచే స్తున్న కార్మికులకు, పేదలకు 200 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీకు మౌలిక సదు పాయాలు కల్పించిన చరిత్ర జీలుగు మిల్లి మండల కేంద్రంలో సిపిఎంకే ఉంది. ఇది మా పేదల పాలిట వెగుచుక్క. సిపిఎం వేయించిన కాలనీలు అన్నిట్లో మౌలిక సదుపా యాలు వచ్చాయి. అది పోరాటాల ద్వారానే సాధ్యమైంది.

నేడు సుందరయ్య వర్ధంతి, కాలనీ వార్షికోత్సవం

సుందరయ్య వర్ధంతి, సుందరయ్య కాలనీ 15వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఆ కాలనీ కమిటీ ఘనంగా నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్రీల పోటీలు నిర్వహిస్తున్నారు. 19వ తేదీ శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకు ఏర్పాట్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు హాజరు కానున్నారు.


పేద కుటుంబానికి సాయం అందిస్తున్న వైష్ణవి

పేద కుటుంబానికి వైష్ణవి సాయం

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఆరోగ్యంతో కాలు కోల్పోయిన మంచానికే పరిమితమైన వ్యక్తి కుటుంబానికి అమరావతి బ్రాండ్ మాజీ అంబాసిడర్ అంబుల వైష్ణవి గురువారం ఆర్థిక సాయం అందించారు. ముదినేపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన బొజ్జా సుందరరావు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో వైద్యులు అతని కుడి కాలు తొలగించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనారోగ్యానికి గురికావడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పరిశిపోగు ప్రసాద్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న వైష్ణవి తన తండ్రి డాక్టర్ మనోజ్‌తో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.ఐదు వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయాలని కోరారు.

ఎఫ్.డి.బాండ్స్ పోయినవి

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, చిన్నాగిరిపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార పరపతి సంఘమునకు సంబంధించి, ఆగిరిపల్లి కెడిసిసి బ్యాంక్, ఆగిరిపల్లి బ్రాంచి నందు ఎఫ్.డి. చేసిన బాండ్స్ (నెం.0710635, 0709260, 0710009) ఒరిజినల్స్ పోయినవి. ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చగలరు.

పల్లగాని కొండలరావు
తండ్రి: కాసులు, చిన్నాగిరిపల్లి గ్రామం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.
సెల్: 79898 99814

దస్తావేజు పోయినది

మొగల్తూరు మండలం, శేరేపాలెం గ్రామ కాపురస్తులు కత్తుల గాంధి, కుమారుడు కత్తుల రాంబాబు అను నేను నా యొక్క దస్తావేజు పడిపోయినవి. డి.06-03-2021వ తేదీన రిజిస్టరు కాబడిన దస్తావేజు నెం. 1436/2012గా రిజిస్టరు కాబడిన పోలిశెట్టి సత్యనారాయణ, తండ్రి: లక్ష్మీకాంతరావు అను పేరుతో గల క్రయ దస్తావేజు వారి లింకు దస్తావేజుగా పొందియున్నాను. డి.24-04-2023వ తేదీన జిరాక్సు తీయించుకొను నిమిత్తం మా ఇంటి నుండి జిరాక్సు షాపుకు జిరాక్సు తీయించుకొను వెళ్ళు దారిలో నాయొక్క దస్తావేజు పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కత్తుల రాంబాబు
శేరేపాలెం గ్రామం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా, పిన్: 534281.
సెల్: 99129 67836

'ఉపాధి హామీ'లో సమస్యలు పరిష్కరించాలి


ఏలూరు రూరల్ : ఆందోళన చేస్తున్న కూలీలు, నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు రూరల్

ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో రెండో పూట పని విధానం, నేషనల్ మొబైల్ మానిటరింగ్ ఫోటో పద్ధతి వల్ల ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు రూరల్ మండలంలోని మాదేపల్లిలో తమ్మిలేరులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను రైతు సంఘం నాయకులు గురువారం పరిశీలించారు. పాది కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి స్తోత్రరాజు, ఎస్.అనసూయ, ఆర్.నీలకంఠం, ఎస్.అప్పల నాయుడు, పి.పుష్పావతి, పి.తులసి, కె.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ముదినేపల్లి : ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నం మాధవ అన్నారు. మండలంలోని వణుదుర్రులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన గురువారం


ముదినేపల్లి :ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న నాయకులు

పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమకు పనికి తగ్గ డబ్బులు పడటంలేదని కూలీలు చెప్పారు. పని ప్రదేశాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయడంలేదంటూ వివరించారు. ఈ సందర్భంగా మాధవ మాట్లాడుతూ పనులు జరుగుతున్న ప్రదేశంలో ప్రభుత్వం మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్ ఏర్పాటు చేయడంతో పాటు కూలీలకు మజ్జిగ పంపిణీ చేయాలని కోరారు.

ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుక

ప్రజాశక్తి - ముసునూరు

నేటికీ యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని టిడిపి యువ నాయకులు కూచిపూడి దేవేంద్ర అన్నారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి శతజయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిలుకూరు వెంకటేశ్వరరావు, కొల్లి గంగారం, గద్దె రఘుబాబు, ప్రసాద్, తల్లిబోయిన వెంకటేశ్వరరావు రాధిక, కాటేపల్లి ప్రసాద్, కాటేపల్లి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యువకుని హత్యకు నిరసనగా ధర్నా

కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంఎల్‌ఎ డిఎన్ఆర్ డిమాండ్

ప్రజాశక్తి - కలిదిండి

యువకుని హత్యకు నిరసనగా కలిదిండి ప్రధాన సెంటర్‌లో దళితులు గురువారం ధర్నా నిర్వహించారు. రెండు గంటలకు పైగా రోడ్డుపై బైఠాయించారు. కైకలూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు ధర్నా చేస్తున్న వారితో ముఖ్య నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు కాలి నడకన వెళ్లారు. డిఎస్‌పి


ఆందోళన చేస్తున్న దళితులు

పైడేశ్వరరావుతో మాట్లా డారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం, ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.జయరాజు సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి పైడేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. వివరాల ప్రకారం... మండలంలోని కోరుకొల్లు పాత హరిజనవాడకు చెందిన బిరుదుగడ్డ శేఖర్(24) మండలంలోని తాడినాడ బ్రాంది షాపులో సేల్స్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. మండలంలోని పోతుమర్రు పంచాయతీ పరిధి గొల్లగూడెం గ్రామానికి చెందిన కట్టా రామ్మోహన్(రాము) బుధవారం రాత్రి బ్రాంది షాపు వద్దకు వెళ్లి శేఖర్‌ను పలకరించినట్లు నటించి రంపం బ్లేడుతో పీక కోయడంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం రాము కలిదిండి పోలీస్‌స్టేషన్లో లొంగిపోయాడు. అక్రమ సంబంధమే హత్యకు దారి తీసిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం యువకుని హత్యను నిరసనగా కలిదిండి ప్రధాన సెంటర్‌లో దళితులు గురువారం ధర్నా నిర్వహించారు. ఎటువంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ఏలూరు నుంచి వచ్చిన స్పెషల్ పోలీసులతో కైకలూరు సిఐ వైవిఎల్.నాయుడు, ఎస్ఐ మణి కుమార్ తగు జాగ్రత్తలు చేపట్టారు. సిఐ నాయుడు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మణికుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ముంగం సురేష్ డిమాండ్ చేశారు.

పలుచోట్ల అన్నసమారాధన

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని గురువారం అన్నసమారాధనలు నిర్వహించారు. ముదినేపల్లిలోని శ్రీ కోదండ రామాలయంలో ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. మండలంలోని బొమ్మినంపాడు, చేవూరు, గురజ తదితర గ్రామాల్లో ఆంజనేయస్వామి దేవస్థానాలు వద్ద అన్నసమారాధనలు జరిగాయి.

ఘనంగా నూకాలమ్మ ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణానికి ఉత్తరాన ఉన్న శ్రీ వక్ర సహిత నూకాలమ్మ ఆలయం నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రెండో రోజు వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని 108 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ రాజాన చక్రపాణి మాట్లాడుతూ నూకాలమ్మ ఆలయ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.9/2021 in O.S.No.10/2014

డిక్రీదార్: కాజా నాగేశ్వర రావు ...D.H.R

మరియు

K.S.J. వైజవరం ...J.D.R

పై నెంబరు గుండములో డి.హెచ్.ఆర్.గారు వారికి రావలసిన బాకీ సొమ్ము వసూలు కొరకు జె.డి.ఆర్. పై దావా వేసి డిక్రీ పొంది సదరు డిక్రీ బాకీ తీర్మానము కొరకు జె.డి.ఆర్. వారికి చెందిన క్రింద షెడ్యూలు కలిగి ఉన్న దిగువ షెడ్యూల్డ్ స్థిరాస్తిని డి.23-06-2023వ తేదీ ఉదయం 10 గం॥ 30 ని॥ లగాయితు పై కోర్టు వారి ఆవరణలో వేలము జరిపించబడును. గాన పాటకోరువారలందరూ పై తెల్పిన శ్రీ కోర్టువారి సమక్షమున వేలపాటలో పాల్గొనవచ్చును.

Schedule

West Godavari District, Bhimavaram District, Registry, Pentapadu Sub-Division, Pentapadu Mandal, Zeroyat Wet R.S.No.285 total extent Ac.1-10 cents within the following **Boundaries : East :** Gunnam Rambabu, **South :** Boccha Pydamma, **West :** Putta Satyam, **North :** Road. The undivided 1/2nd share out of Ac. 1-10 cents.

D.H.R. విలువ = Rs.12,00,000/-

అసీమా విలువ = Rs.25,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జి.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ DHR తరపు న్యాయవాది తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం తేది:01-05-2023

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: తాడేపల్లిగూడెం

ఓ.ఎస్.నెం. 361/2022

ఫిర్యాది: అడ్డేపల్లి రామ సుబ్బారావు వగైరాలు ...వాదులు

మరియు

భీమని వెంకట రమణ వగైరాలు ...ప్రతివాదులు

డి-14: కరణం రుక్మిణి, భర్త: పెంటరావు, వయసు 53, హౌస్ వైఫ్, మావుల్లమ్మ టెంపుల్ దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు గల దావాలో వాది 14వ ప్రతివాది అయిన మీకు ఎన్ని మార్లు కోర్టు సమన్లు పంపినను అవియు కాని కారణంగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు దావా సమన్లు పత్రిక ప్రకటన ద్వారా పంపుటగును అర్థరు పొందియున్నారు. కావున డి.16-06-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరుకావలెను. లేని ఎడల మీ పరోక్షమందు తదుపరి చర్యలు జరుపగలవని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 16-06-2023

జి.వి.నాగేశ్వరరావు మద్దా శ్రీనుబాబు

తాడేపల్లిగూడెం, 17-5-23. అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD

O.S.NO. 3076 OF 2021

Between:

Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law) **plaintiff**

AND

D1. Smt. Veeramsetti Subba Lakshmi, S/o. Sri Raja Vara Prasad, aged about 40 years, Occ: Business, R/o.D.No.3-7-6, Vungarala Vari Street, Near Round Ramalayam, Kovur, West Godavari District, Andhra Pradesh-534350.

D2. Sri Raja Vara Prasad, father name not known to plaintiff, aged about 45 years, R/o. D. No. 3-7-6, Near Round Ramalayam, Vungarala Vari Street, Kovur, West Godavari District, Andhra Pradesh-534350.

...Defendants

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,31,854-57Ps (Rupees Two lakhs thirty one thousand eight hundred and fifty four and paise fifty seven only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 23-06-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

మహారాజశ్రీ అడిషనల్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఏలూరు జిల్లా

E.P. No. 17/2022 in **O.S. No. 69/2016**

డిక్రీదార్: శ్రీమతి సిరిపురపు వీర వెంకట సత్య యమునాదేవి ...DHR

AND

కందూరి మురళీమోహన్, వగైరా ...JDR's

To:

కందూరి మురళీమోహన్, S/o. గంగాధరరావు, డో.నెం. 1-35, వేదనగరపాలెం, దెందులూరు మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు గల E.P. లో 1వ JDR యొక్క హాజరు నిమిత్తం డి. 13-6-2023వ తేదీన వాయిదా అయి వున్నది. కావున పైన ఉదహరించిన 1వ JDR కోర్టు వారి ఎదుట డి. **13-6-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల వారి పరోక్షంగా తీర్మానించబడును.

B.SRILAKSHMI, Advocate
Eluru, Cell: 8019442114

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా

ఇ.పి. నెం. 359/2023 ఇన్
ఇ.పి. నెం. /2023
ఇన్ ఓ.ఎస్. నెం. 29/2022

డిక్రీదార్: పెంట సంజీవరావు ...డిక్రీ హోల్డరు

మరియు

1. నల్ల సన్యాసిరావు (డైడ్)
2. నల్ల రవి వర్మ
3. నల్ల విజయ్ వర్మ ...జెడిఆర్ నెం. 1 టు 3

టు:

1. నల్ల రవివర్మ, తండ్రి: (లేటు) సన్యాసిరావు, హిందూ, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము: డోర్ నెం. 2-9, వడ్డిగూడెం రోడ్, వినాయకుడి గుడి వద్ద, నర్సాపేట గ్రామము, పెదపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 9182882084. ...జెడిఆర్ నెం.2

2. నల్ల విజయ్ వర్మ, తండ్రి: (లేటు) సన్యాసిరావు, హిందూ, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము: డోర్ నెం. 2-9, వడ్డిగూడెం రోడ్, వినాయకుడి గుడి వద్ద, నర్సాపేట గ్రామము, పెదపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 6300171979. ...జెడిఆర్ నెం.3

పై తెలిపిన దావా అమలు పిటీషనులో మీరు జెడిఆర్ నెం. 2 & 3 వారలై ఉన్నారు. అందు మీ హాజరు నిమిత్తము కోర్టు వారు అనేక నోటీసులు పంపినను మీరు తీసుకొనలేదు. కావున పత్రిక ద్వారా తెలియచేయడం ఏమనగా, పై పిటీషను దావాలో మీ యొక్క హాజరు నిమిత్తము డి. **16-06-2023వ ఉదయము 10.30 ని॥లకు** మీరు కోర్టు వారి ఎదుట మీ ప్రతివాదనకు సంబంధించిన యావత్తు దస్తావేజులతో సహా హాజరు కావలెనని లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(బై ఆర్డర్)

షేక్ బాజీ, అడ్వకేట్ ఏలూరు. సెల్: 8341139575

ఏలూరు, డి:17-05-2023